# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# మహబూబ్‌నగర్
## నారాయణపేట

మంగళవారం 14 నవంబర్ 2023 TUESDAY, NOVEMBER 14, 2023 | MAHABUBNAGAR NARAYANPET | పేజీలు PAGES : 12






కులకచర్లలో మంత్రి కేటీఆర్ రోడ్‌షోకు హాజరైన జనం



రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో మంత్రి మహేందర్‌రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి



కారుగుర్తుకు ఓటేయాలని రాంమందిర్ చౌరస్తాలో వ్యాపారిని అభ్యర్థిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

- పదేండ్ల పనితనాన్ని ప్రజలు ఆలోచించాలి
- హైదరాబాద్‌ను తలపించేలా అభివృద్ధి చేస్తున్నాం

# ప్రతిపక్షాలకు ఓటేస్తే.. ఆగమైతం

- కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మోసపోతాం..
- అభివృద్ధి నిరోధకులతో జాగ్రత్త
- ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్

వివరాలు 8లో..

ప్రతిపక్షాలకు పొరపాటున ఓటేస్తే ఆగమైతమని ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. సోమవారం మాజీ మంత్రి చంద్రశేఖర్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని రాంమందిర్‌చౌరస్తా, పాన్‌చౌరస్తా, క్లాక్‌టవర్ చౌరస్తా, రామయ్యబౌళిలో మంత్రి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో మహబూబ్‌నగర్ పట్టణంలో 14 రోజులకోసారి నీళ్లు వచ్చేవని, ఇప్పుడు మిషన్ భగీరథ పుణ్యమా అని రోజూ తాగునీళ్లు వస్తున్నాయన్నారు. ఐటీ టవర్ వద్ద ఏర్పాటు చేయనున్న పరిశ్రమలతో యువతకు స్థానికంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. పదేండ్లలో చేసిన అభివృద్ధిపై పుస్తకం రూపొందించామని, తనకంటే ముందు ఎమ్మెల్యేగా పనిచేసి ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా ఉన్న వ్యక్తి రెండున్నరేండ్ల పాలనపై పుస్తకాన్ని తయారు చేయగలడా అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నప్పుడు పైసా పనిచేయని నాయకులు మోసపూరిత మాటలతో అయోమయానికి గురిచేస్తున్నారని, అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని కోరారు.

*- మహబూబ్‌నగర్ టౌన్, నవంబర్ 13*

11

## సజావుగా స్క్రూట్నీ

- పాలమూరు, పేట జిల్లాల్లో నామపత్రాల పరిశీలన
- 12 నామినేషన్ల తిరస్కరణ

- 55 ఏండ్ల అధికారంలో తెలంగాణకు కాంగ్రెస్ చేసింది శూన్యం
- ఎమ్మెల్యేగా మహేశ్‌రెడ్డిని మరోసారి గెలిపించాలి
- కులకచర్ల రోడ్‌షోలో ఐటీ, పురపాలక శాఖల మంత్రి కేటీఆర్

# సంవత్సరంలో కృష్ణాజలాలు

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో
## మొదట పరిగి నియోజకవర్గానికే సాగునీరు

**పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి** సంవత్సరంలో జిల్లాకు కృష్ణాజలాలను అందిస్తామని మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల మహేశ్ రెడ్డికి మద్దతుగా మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎంపీ రంజిత్‌రెడ్డితో కలిసి ఆయన కులకచర్ల లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 55 ఏండ్ల అధికారంలో కాంగ్రెస్ తెలంగాణకు చేసింది శూన్యమన్నారు. ప్రస్తుతం ఆరు గ్యారెంటీలంటూ ప్రజలను మభ్య పెడుతున్నదన్నారు. కాంగ్రెస్‌లో అందరూ సీఎంలేనని, ఎప్పుడూ కుర్చీకోసం కుమ్ములాటలే తప్పా ఆ పార్టీతో ప్రజలకు ఒరిగేదేమీ ఉండదన్నారు. రేవంత్‌ను ఇప్పడంతా రేటెంత రెడ్డి అంటున్నారని ఎద్దేవా చేశారు. మొన్న ఓటుకు నోటు, నిన్న సీటుకు రేటు.. రేపు అధికారమిస్తే ప్లాట్లుగా చేసి రాష్ట్రాన్ని అమ్మేయ్యడన్న గ్యారెంటీ ఏమున్నదని ప్రశ్నించారు.

*- పరిగి, నవంబర్ 13*



కోస్గి పట్టణంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి మహమూద్ అలీ, చిత్రంలో మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

# రేవంత్‌రెడ్డి.. అవకాశవాది

- ఢిల్లీ పెద్దలకు తెలంగాణను తాకట్టు పెట్టేందుకు కుట్ర
- మాటలే తప్పా పనులు చేతకావు : హోం శాఖ మంత్రి మహమూద్ అలీ
- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి
- రూ.13 కోట్లతో మసీదుల పునరుద్ధరణ : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

5

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడు తిరుమలేశుడి సేవకు వేళైంది. రాష్ట్రంలోనే పేరొందిన కురుమూర్తి బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. 29వ తేదీ వరకు ఉత్సవాలు జరుగనున్నాయి. 18న స్వామి అలంకారోత్సవం, 19న ఉద్దాలోత్సవం ప్రధాన ఘట్టాలు కాగా.. మరో నెలరోజుల పాటు జాతర కొనసాగనున్నది. ఉమ్మడి జిల్లాలోనే తొలి, పెద్ద తిరునాళ్లకు భక్తులు లక్షలాదిగా తరలిరానుండగా.. ఆలయ కమిటీ, అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఎమ్మెల్యే, జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణాసుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్, ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. నలుమూలల నుంచి బస్సులు రాకపోకలు సాగించనున్నాయి.

*- మూసాపేట(చిన్నచింతకుంట), నవంబర్ 13*

# తిరుమలేశుడి సేవకు వేళాయే..

- నేటి నుంచి కురుమూర్తి బ్రహ్మోత్సవాలు
- విద్యుద్దీప కాంతుల్లో ఆలయం ముస్తాబు

5

